మే 1 నుంచి సమ్మర్ కోచింగ్ క్యాంప్

వరంగల్, ఏప్రిల్ 23: మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. బల్దియా ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తామన్నారు. మే 1 నుంచి 31 తేదీ వరకు పిల్లలకు ఇండోర్ క్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 970199 9688, 962482644, 897801272 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రాయపర్తిలో పోషణ జాతర

రాయపర్తి, ఏప్రిల్ 23: ఐసీడీఎస్-అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో పోషణ జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించారు.

ఉపాధిహామీ పనుల చెంత వైద్యశిబిరం

నెక్కొండ, ఏప్రిల్ 23: దీక్షకుంట పరిధిలోని రేపల్లెవాడకుంటలో ఉపాధిహామీ పనులు చేస్తున్న స్థలంలో నెక్కొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి సుమన్ ఆధ్వర్యంలో 94 మంది కూలీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి భానుప్రకాశ్, వైద్య సిబ్బంది రవిచందర్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

ఖిలావరంగల్, ఏప్రిల్ 23: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని 11 మండలాలతోపాటు మున్సిపాలిటీని కలిపి 86 మందిని వెరిఫికేషన్ అధికారులుగా నియమించామన్నారు. లబ్ధిదారుల ధ్రువీకరణ ప్రక్రియ ఈ నెల 30 వరకు పూర్తి చేయాలన్నారు. సమీక్షలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఏవో అనురాధ, హౌసింగ్ పీడీ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసూనరాణి పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

కరీమాబాద్, ఏప్రిల్ 23: వరంగల్‌కు చెందిన గూడూరు రాజేంద్రప్రసాద్ కుటుంబ కలహాలతో బుధవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేంద్రప్రసాద్ హోటల్‌లో పని చేసేవాడు. మద్యానికి బానిసకావడంతోపాటు ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నాయి. మనస్తాపంతో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

CHANGE OF NAME

★I, DORNALA VARUN S/o DORNALA VENKATA NARAYANA R/o H.No: 3-17/A, Near Susheela Degree College, Didugupadu, Madhira, Khammam, Telangana. I have changed my Father's name from DORNALA VENKAT NARAYANA to DORNALA VENKATA NARAYANA for all future purposes.
NTW-7710

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నల్లబెల్లి: ఉప్పరపల్లిలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నర్సంపేట: సమావేశంలో మాట్లాడుతున్న నల్లా మనోహర్‌రెడ్డి

పర్వతగిరి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు

సభకు ఉప్పెనలా కదలాలి

- పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- రజతోత్సవ మహాసభకు ఇంటికొకరు తరలిరావాలి
- కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ నాయకుల పిలుపు

చెన్నారావుపేట(నల్లబెల్లి)/నర్సంపేట/గీసుగొండ/రాయపర్తి/దుగ్గొండి, ఏప్రిల్ 23: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ప్రజలు ఉప్పెనలా తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు హాజరు కావాలని కోరుతూ చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపెల్లి, జీడిగడ్డతండా, చెన్నారావుపేటలో పార్టీ మండల నాయకుడు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ సభకు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, పార్టీ యూత్ మండల ఇన్‌చార్జి కందికృష్ణచైతన్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలోని 20వ, 21వ, 23వ, 24వ వార్డుల్లో సన్నాహక సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగిళ్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, సీనియర్ నాయకుడు ఎంవీ రామారావు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సంపేట మండలంలోని రాజుపల్లి, మర్రినర్సయ్యపల్లిలో జరిగిన సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, మచ్చిక నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకలో బీఆర్ఎస్ కార్యకర్తలతో జిల్లా నాయకుడు సుంకరి శివకుమార్ సన్నాహక సమావేశం నిర్వహించారు. యావత్ దేశం బీఆర్ఎస్ సభ వైపు చూస్తున్నదని ఆయన అన్నారు. అలాగే, రాయపర్తి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ఎల్కతుర్తిలో సభ ఏర్పాట్లలో భాగస్వాములవుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ సారథ్యంలో మండల సీనియర్ నాయకులు రంగు కుమార్, కర్ర రవీందర్‌రెడ్డి, పూసమధు, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, చిలువేరు సాయిగౌడ్, మహ్మద్ ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఎద్దు రమేశ్ సభా ఏర్పాట్లలో పాల్గొన్నారు. మండలంలోని మొరిపిరాలలో నాయకులు రంగు కుమార్, అండ్రెడ్డి యాకూబ్‌రెడ్డి, పారుపల్లి సుధాకర్‌రెడ్డి, చిలువేరు సాయిగౌడ్, చేగూరి మల్లేశ్ సభకు తరలిరావాలని ప్రచారం చేశారు. దుగ్గొండి మండలంలోని చాపలబండ, గోపాలపురం, బొబ్బరోనిపల్లి, రంగాపురం, మైసంపల్లిలో క్లస్టర్ ఇన్‌చార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, శంకేశి కమలాకర్, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, పిండి కుమారస్వామి, సింగతి రాజన్న, బూర చందుగౌడ్, కామిశెట్టి ప్రశాంత్, బొంపెల్లి రజనీకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గులాబీ సైనికులు కదం తొక్కాలి

పర్వతగిరి: బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు కదం తొక్కాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండలంలోని గ్రామాల్లో సన్నాహక సమావేశాలు జరిగాయి. అనంతరం బహిరంగ సభ ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్‌బీఎస్ మండల మాజీ అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్‌లు ఆమడగాని రాజు, కొల్లూరి వెంకన్న, చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, బీ వెంకట్‌రాజు, వల్లందాసు వెంకన్న, మసాని వెంకట్, బర్ల రాజశేఖర్, కందికట్ల ప్రవీణ్, నల్లమాస సంపత్, జనగాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కేటీఆర్‌కు పచ్చబొట్టు చూపిస్తున్న రాజశేఖర్

కేటీఆర్‌పై అభిమానంతో..

యువనేత చిత్రాన్ని పచ్చబొట్టు వేయించుకున్న కార్యకర్త

కరీమాబాద్, ఏప్రిల్ 23: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఉన్న అభిమానంతో ఓ వ్యక్తి చేతిపై యువనేత రూపాన్ని పచ్చబొట్టు వేయించుకున్నాడు. వరంగల్ 33వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాజశేఖర్‌కు కేటీఆర్ అంటే ఎంతో అభిమానం. ఈ మేరకు కేటీఆర్ రూపాన్ని పచ్చబొట్టు వేయించుకున్నట్లు రాజశేఖర్ తెలిపారు. బుధవారం జిల్లాకు వచ్చిన కేటీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి తన చేతిపై వేయించుకున్న పచ్చబొట్టును చూపించారు.

కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మార్కెట్‌లోకి యమహా ఎఫ్‌జెడ్ ఎస్

కొత్త వాహనాన్ని ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి

వరంగల్, ఏప్రిల్ 23: నగరంలోని హ్యాపీ ఆటోమోటివ్స్ షోరూంలో యమహా ఎఫ్‌జెడ్ ఎస్ (ఎఫ్ఐ హైబ్రిడ్ 2025) 150 సీసీ బైక్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. బుధవారం హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి చేతుల మీదుగా ద్విచక్ర వాహనాన్ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా షో రూం మేనేజింగ్ డైరెక్టర్లు ఎండీ రియాజ్, ఎండీ సాజిద్ ఈ బైక్ ప్రత్యేకతలను వివరించారు. ఈ బైక్ భారతదేశంలోనే 150సీసీ సెగ్మెంట్‌లో హైబ్రిడ్ టెక్నాలజీతో వచ్చిన మొట్టమొదటి మోటర్‌సైకిల్ అని తెలిపారు. ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరిచే సాంకేతిక ఇందులో ఉందన్నారు. ఆధునిక టెక్నాలజీతో కొత్త డిజైన్‌తో వాహనం మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. రేసింగ్ బ్లూ, సియాన్ మెటాలిక్ గ్రే రంగుల్లో ఈ బైక్ అందుబాటులో ఉందన్నారు.

పూడికతీత పనులను పరిశీలిస్తున్న కమిషనర్

పూడికతీత పనుల్లో వేగం పెంచాలి

వరంగల్, ఏప్రిల్ 23: భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో మరింత వేగం పెంచాలని గ్రేటర్ కమిషనర్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె భద్రకాళీ చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 3 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పనులు పూర్తయ్యాయని తెలిపారు. పూడికతీత పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలి

సుబేదారి, ఏప్రిల్ 23: సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. బుధవారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ ఆర్మ్డ్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు విభాగంలో ఆర్మ్డ్ విభాగం కీలకమని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. శాఖాపరమైన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేశ్‌కుమార్, ఏఎస్సీ మనన్‌భట్, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

నర్సంపేట/గిర్మాజీపేట, ఏప్రిల్ 23: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లంపై మక్కువ పెంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. అలాగే, వరంగల్ ఎల్లంబజార్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలదించుకొని పుస్తకాన్ని శ్రద్ధతో చదివితే అది భవిష్యత్‌లో నిన్ను తలెత్తుకునేలా చేస్తుందన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

గిర్మాజీపేట, ఏప్రిల్ 23: విద్యార్థులు తాము కన్న కలలను క్రమశిక్షణతో నిజం చేసుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని డీఐఈవో డాక్టర్ గంగిశెట్టి శ్రీధర్‌సుమన్ ఆకాంక్షించారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో జిల్లా టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులను బుధవారం ఆయన తన కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సంపత్, శరధృతి, అశోక్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా టాపర్లను సన్మానిస్తున్న డీఐఈవో శ్రీధర్‌సుమన్

కేటీఆర్‌తో పత్రి సుభాష్, పత్రి రాజపోశాలు

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

కాశీబుగ్గ, ఏప్రిల్ 23: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు పత్రి సుభాష్, పత్రి రాజపోశాలు వేర్వేరుగా కలిశారు. ఈ నెల 27న జరిగే మహాసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన కేటీఆర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.

వేలం పాట నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

పట్టుబడిన వాహనాలకు వేలం

నర్సంపేట, ఏప్రిల్ 23: నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు బుధవారం ఎక్సైజ్ పోలీసులు బహిరంగ వేలం నిర్వహించారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, నర్సంపేట ఎక్సైజ్ సీఐ ఆర్.నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా 34 వాహనాలను కొనుగోలు చేశారు. ఎక్సైజ్ శాఖకు రూ. 3,12,000, జీఎస్టీ రూ. 50,460 కలిపి మొత్తం రూ. 3,62,460 ఆదాయం సమకూరింది.

మేడే వేడుకలను జయప్రదం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 23: మేడే వేడుకల్లో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్ పిలుపునిచ్చారు. నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో మేడేను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకులు చేసిన పోరాటాలను స్మరించుకొని జరుపుకునే మేడే వేడుకల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రూ. 1.15 లక్షల విలువైన పొగాకు ఉత్పత్తుల పట్టివేత

నర్సంపేట, ఏప్రిల్ 23: అక్రమంగా అమ్ముతున్న రూ. 1,15,000 విలువైన పొగాకు ఉత్పత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నర్సంపేట శివారు కమలాపురానికి చెందిన ఎండీ జాకీర్ బుధవారం సాయంత్రం అంగడి సెంటర్‌లో ఆటోలో ఉండగా పక్కా సమాచారంతో టౌన్ సీఐ రమణమూర్తి ఆధ్వర్యంలో పట్టుకొని పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు, వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నాయకులు

భూ సమస్యల పరిష్కారానికి కొత్త చట్టం

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- భూ భారతిపై అవగాహన సదస్సు

వర్ధన్నపేట/పర్వతగిరి, ఏప్రిల్ 23: భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధికారులు హాజరయ్యారు. భూ ములపై యజమానులకు పూర్తిస్థాయిలో హక్కులు ఉండేలా చట్టాన్ని తయారు చేయడంతోపాటు భవిష్యత్‌లో సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు, రైతులకు అవగాహన కల్పించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే, పర్వతగిరిలోని పీఏసీఎస్ భవనంలో రైతులు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్యశారద హాజరై భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. కాగా, పర్వతగిరి సదస్సులో కలెక్టర్ మాట్లాడుతున్న సమయంలో రెండుసార్లు కరెంటు పోవడంతో రైతులు ఉక్కపోతతో అసహనం వ్యక్తం చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నేతలు

వర్ధన్నపేట: భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సభా వేదికపైకి బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షులతోపాటు అనుబంధ సంఘాల నాయకులు, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు, యువజన నాయకులను సైతం ఆహ్వానించారు. ప్రభుత్వ సదస్సుకు రాజకీయ పార్టీల నాయకులను ఎమ్మెల్యే ఆహ్వానిస్తున్నా కలెక్టర్ సహా అధికారులు ఏమీ మాట్లాడకపోవడం విస్మయానికి గురిచేసింది. కాగా, అధికార పార్టీ నాయకులు వేదికపై కూర్చున్న విషయమై పలువురు విలేకరులు సమావేశం అనంతరం కలెక్టర్ సత్యశారద దృష్టికి తీసుకెళ్లారు. ఆమె స్పందిస్తూ ఇది చాలా సింపుల్ ఇష్యూ అని సమాధానం చెప్పారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇది కేవలం అవగాహన సదస్సు మాత్రమే. అధికారిక సమావేశం కాదు. వేదికపైకి వచ్చిన వారంతా రైతులు మాత్రమేనని తేలికగా సమాధానం ఇచ్చారు.

వర్ధన్నపేట: కట్రాలలో జాతీయ రహదారిపై దిష్టిబొమ్మకు నిప్పుపెడుతున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడిపై నిరసనల వెల్లువ

వర్ధన్నపేట/పోచమ్మమైదాన్/వరంగల్‌చౌరస్తా/సంగెం, ఏప్రిల్ 23: కశ్మీర్‌లో ఉగ్రవాదులు అమాయకులను కాల్చి చంపడాన్ని నిరసిస్తూ వీహెచ్‌పీ, బీజేపీ, ఏబీవీపీ ప్రతినిధులు బుధవారం వర్ధన్నపేట పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కశ్మీర్‌లో హిందువులే లక్ష్యంగా ముష్కరులు అమాయకులను కాల్చి చంపడం దారుణమన్నారు. అలాగే, జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులను అమానుషంగా కాల్చి చంపిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో కోరారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వరంగల్ ములుగురోడ్డు సప్తధామంలోని గురుదేవులు, సద్గురు శివానందమూర్తిని ప్రార్థించినట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ జంక్షన్‌లో మృతులకు నివాళులర్పించారు. అలాగే, కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో మృతులకు నివాళులర్పించారు. అనంతరం వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ సెంటర్ నుంచి పాపయ్యపేట చమన్‌లోని వివేకానంద విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కేఎంసీ విద్యార్థులు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. సంగెం మండలకేంద్రంలో బీజేపీ నాయకులు కొవ్వొత్తులతో మృతులకు నివాళులర్పించారు.

'మున్సిపాలిటీ నుంచి వేరు చేయాలి'

వర్ధన్నపేట, ఏప్రిల్ 23: మున్సిపాలిటీలో విలీనంగా ఉన్న తండాలను వేరు చేయాలని గిరిజన తండా వాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ సుధీర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన సమయంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు, నాయకులు వర్ధన్నపేట పట్టణ సమీపంలోని పది తండాలను మున్సిపాలిటీలో విలీనం చేశారన్నారు. వెంటనే తండాలను మున్సిపాలిటీ నుంచి వేరు చేయాలని కోరారు. తండాల ప్రజలు పాల్గొన్నారు.

'శాంతి చర్చలకు ఆహ్వానం పలకాలి'

ఖిలావరంగల్, ఏప్రిల్ 23: తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, బీహార్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో ఆదివాసులు, మావోయిస్టు పార్టీలపై కొన్ని నెలలుగా జరుగుతున్న దాడులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్తి పలికి శాంతి చర్చలకు ఆహ్వానం పలకాలని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సుద్దాల నాగరాజు కోరారు. ఖిలావరంగల్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం టీకేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆదివాసీలు, మావోయిస్టులు, పోలీసులు ప్రాణాలు కోల్పోకుండా ఇరుపక్షాలు కాల్పులు విరమించాలని కోరారు. కార్యక్రమంలో చందు, రవన్న, బాబు, రాజేందర్, నాగార్జున, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చదువుతోపాటు కళల్లో రాణించాలి

కాశీబుగ్గ, ఏప్రిల్ 23: విద్యార్థులు చదువుతోపాటు కళల్లో రాణించాలని కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ కె.అనితరెడ్డి అన్నారు. శ్రీనిధి కూచిపూడి నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు బహుమతులు సాధించిన వారిని కాశీబుగ్గలో మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా కూచిపూడి, భారతనాట్యం, కథక్ కథాకలి వంటి రంగాల్లో రాణించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్, పసుపులేటి సరిత, శ్రీనివాస్,